
# HINDU COLLEGE OF PHARMACY

Amaravathi Road, GUNTUR-522 002. A.P.

Affiliated to Acharya Nagarjuna University and Recognized by
Pharmacy Council of India, UGC 2 (f) & 12 (B) - New Delhi, Certified by ISO-9001-2018


| |
|---|
| **Programme Title: National Librarian's Day Celebrations** |
| **Programme Description:**<br>**Library & Knowledge Recourse Centre** Organized National Librarian's Day Celebrations. The National Librarian's Day celebrations is an important occasion celebrated to recognize and honor the contributions of librarians in preserving knowledge, promoting literacy, and supporting education and research. |
| **Date: 12/08/2025** |
| **Venue: Central Library** |

## NATIONAL LIBRARIAN'S DAY CELEBRATIONS









HINDU COLLEGE OF PHARMACY

Amaravathi Road, GUNTUR-522 002. A.P.


Affiliated to Acharya Nagarjuna University and Recognized by


Pharmacy Council of India, UGC 2 (f) & 12 (B) - New Delhi, Certified by ISO-9001-2018


ACCREDITED WITH GRADE B++ NAAC

# FELICITATION TO LIBRARY STAFF






గుంటూరు వార్త

బుధవారం 13, ఆగస్టు 2025


## హిందూ ఫార్మసీ కళాశాల్లో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

గుంటూరు విద్య,ఆగష్టు 12,ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.ఈ వేడుకలకు కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు అధ్యక్షత వహించి భారతదేశంలో గ్రంథాలయ అభివృద్ధికి పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ విద్యాభ్యాసం, నిర్వహించిన పదవులు,చేసిన సేవల గురించి విద్యార్థులకు తెలియజేశారు.డాక్టర్ రంగనాథన్ 1923లో మద్రాస్ యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా చేరి గ్రంథాలయ యూనివర్సిటీ లకు సంబంధించిన ప్రపంచ వ్యాప్త ధోరణులను పరిశీలించి 1924లో క్లాసిఫికేషన్‌లను గ్రంథాలయ కేటలాగ్‌లను తయారుచేశారు.ఆయన పుట్టినరోజైన ఆగస్టు 12వ తేదిని జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా తమ కళాశాల లైబ్రరిలో ముఖ్య గ్రంథాలయ పరిపాలకుడు గుండా సుబ్బారావు,ఆయన సహచరులు అంబేడ్కర్,కన్నమ్మ,మారుతీ,రాధాకృష్ణలను కళాశాల యాజమాన్యం దుశ్శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ ఏ.ప్రత్యూష,వివిధ విభాగాల అధిపతులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక **సూర్య** గుంటూరు పల్నాడు

www.suryaa.com

బుధవారం 13 ఆగస్టు 2025 - పేజీలు 8


# హిందూ ఫార్మసి కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంధాలయ దినోత్సవ వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు అధ్యక్షత వహించి భారతదేశంలో గ్రంథాలయ అభివృద్ధికి పద్మశ్రీ డాక్టర్ ఎస్. ఆర్. రంగనాధస్ విద్యాభ్యాసం, నిర్వహించిన పదవులు చేసిన సేవలను గురించి విద్యార్ధులకు తెలియచేశారు. డాక్టర్ ఎస్. ఆర్. రంగనాధస్ 1923 లో మద్రాస్ యూనివర్సిటీ లో లైబ్రేరియన్ గా చేరి ఈ అవకాశాన్ని అనుకూలంగా మార్చుకొని గ్రంథాలయ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రపంచ వ్యాప్త ధోరణులను పరిశీలించి 1924లో క్లాసిఫికేషన్ లను, గ్రంథాలయ కేటలాగ్ లను తయారు చేశారు. డాక్టర్ ఎస్. ఆర్. రంగనాధన్ పుట్టిన రోజైన ఆగష్టు 12 వ తేదీని జాతీయ గ్రంధాలయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. విద్యార్థులు తమ కళాశాల గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను, జర్నల్స్ (పత్రికలు) డెల్నెట్, కెనింబస్ తదితర వసతులను వినియోగించుకొని వారి మేధస్సును అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తమ కళాశాల లైబ్రరీలో ముఖ్య గ్రంథాలయ పరిపాలకుడు గుండా సుబ్బారావు సహచరులు అంబేద్కర్, కన్నమ్మ, మారుతి రాము, రాధాకృష్ణను కళాశాల యాజమాన్యం వారు శాలువా, పుష్పగుచ్ఛములతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ. ప్రత్యూష వివిధ విభాగాల అధిపతుల, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.